www.prajasakti.com

ప్రజాశక్తి

సోమవారం 13 అక్టోబర్ 2025

5

వైఎస్ఆర్

నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

ప్రజాశక్తి - కడప

ప్రజల నుంచి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పరిష్కరించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సభాభవన్‌లో సోమవారం నిర్వహించనున్నామని డిఆర్‌ఒ విశ్వేశ్వర నాయుడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా కేంద్రంతో పాటు మండల, మున్సిపల్ స్థాయిలో కూడా నిర్వహిస్తామని తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి తమ ఫిర్యాదులను సమీ పంలోని మండల కార్యాలయాలు లేదా మున్సిపల్ కార్యాలయాలలో కూడా సమర్పించుకోవచ్చునని తెలిపారు. మీ కోసం కాల్ సెంటర్ 1100 సేవ లను వినియోగించుకోవాలని డిఆర్‌ఒ ఆదివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. అర్జీదారులు దాఖలు చేసిన తమ అర్జీలు ఇప్పటికీ పరిష్కారం కాకపోయినా, లేదా తమ ఫిర్యాదులకు సంబం ధించిన సమాచారం తెలుసుకోవడానికి 1100 నంబర్‌కు కాల్ చేయవచ్చునని తెలిపారు. ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలన్నారు.

విద్యుత్ ఉద్యోగులు సమ్మెకు సిద్ధంకండి

స్థగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ సుదర్శన్ రెడ్డి

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న స్థగుల్ కమిటీ నాయకులు

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు, ఎనర్జీ అసిస్టెంట్లు, ఉద్యోగులు సమ్మెకు సిద్ధం కావాలని స్థగుల్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పి. సుదర్శన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబ్బిరెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని యుటిఎఫ్ భవన్‌లో జిల్లా స్థగుల్ కమిటీ సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాజమాన్యం, ప్రభుత్వం 20 సంవత్సరాలుగా విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను తక్కువ వేతనాలు ఇచ్చి శ్రమ దోపిడీకి పాల్పడుతోందని విమర్శించారు. ఇది అత్యంత శోచనీయ విషయమని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తరహాలో వారిని డిపార్ట్‌మెంట్‌లో చేర్చుకోవాలని డిమాండ్ చేశారు. డైరెక్ట్ పేమెంట్ ఇవ్వాలని, 2022 వేతన ఒప్పందం ప్రకారం ఎనర్జీ అసిస్టెంట్లకు జీతాలు పెంచాలని, ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని, ఖాళీలన్నీ భర్తీ చేయాలని, ఎనర్జీ అసిస్టెంట్లను జూనియర్ లైన్‌మెన్‌లుగా గుర్తించాలని, ఎనర్జీ అసిస్టెంట్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఎనర్జీ అసిస్టెంట్లకు ఇచ్చిన ఐడి కార్డులు రద్దు చేయ

వై.కోడూరు ప్రజలతో మాట్లాడుతున్న సిఐ విశ్వనాథరెడ్డి

ఫ్యాక్షన్ జోలికి వెళ్లొద్దు : సిఐ

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

ఫ్యాక్షన్ జోలికి వెళ్లొద్దని, జీవితాలు పాడు చేసుకోవద్దని సిఐ విశ్వనాథరెడ్డి సూచించారు. మండలంలోని సి కేటగిరి ఫ్యాక్షన్ గ్రామమైన మండలంలోని వై కోడూరు గ్రామంలో శనివారం రాత్రి సీఐతోపాటు పోలీసులు బస చేశారు. ఈ సందర్భంగా స్థానికులతో సిఐ మాట్లాడుతూ సమస్యలు ఏమైనా ఉంటే శాంతియుతంగా పరిష్కరించుకోవాలన్నారు. గొడవలకు వెళ్లవద్దని సూచించారు. చిన్నపాటి గొడవలే ఫాక్షన్‌కు దారి తీస్తున్నాయని, జాగ్రత్తగా ఉండాలని వివరించారు. పిల్లలు బాగా చదివేందుకు తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. బాల్యవివాహాలను అరికట్టాలని కోరారు. శాంతిభద్రతలు కొనసాగేందుకు పలు సూచనలు చేశారు. గ్రామంలో ఉన్న రౌడీషీటర్లకు ప్రత్యేక కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్ఐ నాగ మురళి, పోలీసులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఓటు చోరీకి పాల్పడుతున్న బిజెపి

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజలతో మాట్లాడుతున్న ఇర్ఫాన్ బాషా

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తోందని కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి ఇర్ఫాన్‌బాషా తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు రాహుల్ గాంధీ, షర్మిల పిలుపుమేరకు ఆదివారం మండల పరిధిలోని బొజ్జవారి పల్లెలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల హక్కుల పరిరక్షణకు ప్రతి ఇంటి వద్ద ఆ కుటుంబ సభ్యులతో మాట్లాడారు. మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ప్రజల స్వరం విని పించని పాలన ఇదే అని తీవ్రంగా బిజెపి ప్రభుత్వాన్ని విమర్శించారు. ప్రజా స్వామ్య విలువల కోసం కాంగ్రెస్ పార్టీ పోరాటం చేస్తుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు పార్టీకి చేరుస్తానని హామీ ఇచ్చారు. ప్రజాస్వామ్య విలువల కోసం కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్షుడు గోసంగి సుబ్బారెడ్డి, డిసిసి కార్యదర్శి అప్పపోగుల ఎల్లయ్య, గౌస్, కలందర్, రమణారెడ్డి, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - జమ్మలమడుగు

అందే జగన్‌మోహన్‌రెడ్డి

జమ్మలమడుగు నియోజకవర్గ కేంద్రంలో లేబర్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యదర్శి అందే జగన్మోహన్‌రెడ్డి కోరారు. ఆదివారం ఆయన 'ప్రజాశక్తి'తో మాట్లాడుతూ చాలా కాలంగా జమ్మలమడుగు పట్టణంలో లేబర్ ఆఫీసు కార్మికులకు అందుబాటులో ఉండేదన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఈ లేబర్ ఆఫీసును పొద్దుటూరుకు తరలించారన్నారు. ఈ నేపథ్యంలో స్థానిక కార్మికులు అనేక రకాల సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. స్థానికంగా దాదాపు రెండు వేలకు పైగా భవన నిర్మాణ కార్మికులు ఉన్నారన్నారు. చాలామంది ఇతర కార్మికులు నియోజకవర్గంలో పని చేస్తున్నారు. లేబర్ ఆఫీస్ లేకపోవడంతో గత సంవత్సరంలో చేసిన ఇన్సూరెన్స్‌ను రెన్యువల్ చేసుకోవడానికి ఇబ్బందికరంగా ఉందన్నారు. కొత్తగా ఇన్సూరెన్స్ చేసుకోవాలంటే సమస్యగా ఉందన్నారు. గతంలో ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి సొంతంగా కార్మికులకు ఇన్సూరెన్స్ చేయించారు. వాటిని రెన్యూవల్ చేసుకోలేకపోతున్నామన్నారు. ప్రొద్దుటూరులో ఇప్పటికే అక్కడ లేబర్ కార్యాలయం ఉందని, మళ్లీ జమ్మలమడుగులో ఉన్న దాన్ని అక్కడ పెట్టాల్సిన అవసరం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఏదైనా పని చేయిం చుకోవాలంటే అన్ని పనులు వదులుకొని వెళ్లాల్సి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. రెక్కాడితే డొక్కాడని పరిస్థితి కార్మికులది.. అలాంటి వారు ప్రొద్దు టూరుకు వెళ్లాలంటే అన్ని రకాల ఇబ్బందికరమన్నారు. సమస్యను జమ్మల మడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్ సుబ్బరామిరెడ్డి దృష్టికి తీసుకెళ్లామన్నారు. సంబంధిత అధికారులు స్పందించి లేబర్ ఆఫీస్‌ను మళ్లీ జమ్మలమడుగులో పెట్టేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. లేని పక్షంలో స్థానిక కార్మికులతో కలిసి ఆందోళనలు చేస్తామని హెచ్చ రించారు.

రోగికి వైద్య పరీక్షలు చేస్తున్న కార్డియాలజీ వైద్యులు ఆయాజ్ అక్బర్

ఉచిత గుండె చిక్సిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి - వేంపల్లె

స్థానిక పులివెందుల రోడ్డులో ఉన్న దారుల్ ఉలూమ్ రహమానీయ మసీదు ఆవరణలో చేపట్టిన ఉచిత గుండె వైద్య శిబిరానికి విశేష స్పందన లభించినట్లు మదరసా ప్రతినిధులు తెలిపారు. ఆదివారం చెన్నయ్‌కి చెందిన ఆక్సిమెండ్ హాస్పిటల్ సహకారంతో దారుల్ ఉలూమ్ రహమానీయ మదరసా ఆధ్వర్యంలో ఉచిత గుండె వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఆక్సిమెండ్ హాస్పిటల్ గుండె వైద్యులు ఆయాజ్ అక్బర్, సామా అక్బర్ రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన మందులు కూడా ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు 250 మంది రోగులు వచ్చినట్లు మదరసా ప్రతినిధులు తెలిపారు. కార్యక్రమంలో ఆక్సిమెండ్ హాస్పిటల్ సిబ్బంది, మదరసా కమిటీ ప్రతినిధులు, మదరసా విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రొద్దుటూరు : రోటరీ కంటి ఆసుపత్రి ఆవరణంలో రోటరీ క్లబ్, మెడ్ టౌన్ రోటరీ క్లబ్, రోటరీ కంటి ఆసుపత్రి, శ్రీహెూలీ స్టిక్ హాస్పిటల్స్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. ఈ సందర్భంగా 3160 రోటరీ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ ఎంకె రవీంద్ర మాట్లాడుతూ రోటరీ సంస్థల ద్వారా ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రొద్దుటూరు రోటరీ కంటి ఆసుపత్రి విశిష్ట సేవలు అందిస్తోందన్నారు. రోటరీ అంటే సేవకు ప్రతిరూపమన్నారు. నాలుగు దశాబ్దాలుగా పోలియో నిర్మూలనకు రోటరీ ఇంటర్నేషనల్ విశేషమైన కృషి చేస్తోందన్నారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యమిస్తు స్తోందన్నారు. ప్రతి ఒక్కరూ రోటరీ0 సేవలను వినియోగించుకోవాలన్నారు. రోటరీకి సహకారం అం దించాలన్నారు. సిబిఐటి కళాశాల యాజమాన్యం అధ్యా పక బృందం సహ కారంతో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గద్దెల వెంకటేశ్వర్‌రెడ్డి కృషితో సిబిఐటి నోవా రోడ్ ట్రాక్ క్లబ్ ఈ సందర్భంగా ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ అందరి సహకారంతో ఏర్పాటు చేసిన మెగా ఉచిత వైద్య శిబిరంలో 256 మంది వైద్య సేవలు పొందారన్నారు. కార్యక్రమంలో గవర్నర్ సతీమణి రొటేరియన్ వేద రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ కోట శివకుమార్, సెక్రెటరీ యూనియన్ ప్రభు, కోశాధికారి దొంతు బాలాజీ, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తిరుపతయ్య, బివి రాజు, హెూలిస్టిక్ హాస్పిటల్ జనరల్ మేనేజర్ నరసింహారావు పాల్గొన్నారు.

కనీస ధరలేని మొక్కజొన్న

వ్యాపారుల సిండికేట్.. నష్టాల ఊబిలో రైతు.. మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని రైతుల వినతి

ప్రజాశక్తి - మైదుకూరు రూరల్

మొక్కజొన్న పంటకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర రూ.2,400 ఉన్నప్పటికీ, స్థానిక వ్యాపారులు సిండికేట్‌గా ఏర్పడి తక్కువ ధరకే కొనుగోలు చేస్తూ తమను నిండా ముంచుతున్నారని దువ్వూరు మండల రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, ప్రభుత్వమే మద్దతు ధరకు మొక్కజొన్నను కొనుగోలు చేయాలని సంబంధిత అధికారులు, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌ను కోరుతున్నారు.

గిట్టుబాటు కాని ధరలు

రూ.1,500 నుంచి రూ.2,000 మాత్రమే గత సంవత్సరంతో పోలిస్తే కేంద్రం ఈ ఏడాది మొక్కజొన్న కనీస మద్దతు ధరను రూ.175 పెంచి రూ.2,400గా నిర్ణయించింది. దువ్వూరు మండలంలో మొక్కజొన్న కోతలు మొదలైనా, ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయక పోవడంతో.. ఇదే అదనుగా భావించిన వ్యాపారస్తులు సిండికేట్‌గా ఏర్పడి, ధరను అమాంతం తగ్గించేశారు. ప్రస్తుతం మొక్కజొన్నను కేవలం రూ.1,500 నుండి రూ.2,000 లోపు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో తాము తీవ్రంగా నష్టపోతున్నామని రైతులు వాపోతున్నారు.

మొక్కజొన్న విత్తనాలను ఆరబెడుతున్న రైతులు

ఎకరాకు రూ.30 వేలు పెట్టుబడి

దువ్వూరు మండలంలోని నీలాపురం, దాసరిపల్లె, మూడిండ్లపల్లె, బాలాయపల్లె, మదిరేపల్లె, చిన్న సింగనపల్లె, పెద్ద సింగనపల్లె, చల్లబసాయపల్లె, మనేరంపల్లె, గుడిపాడు, రామ్‌సాయి నగర్, జిల్లెల్ల, భాకరాపురం తదితర గ్రామాల్లో రైతులు విస్తారంగా మొక్కజొన్న సాగు చేశారు. ఎకరా మొక్కజొన్న సాగుకు సుమారుగా రూ.30 వేల వరకు ఖర్చు అవుతుందని రైతులు తెలిపారు. ఆరుకాలం శ్రమించి పండించిన పంటను కనీస మద్దతు ధర కంటే చాలా తక్కువకు అమ్ముకోవాల్సి రావడం వల్ల పెట్టుబడి కూడా దక్కడంలేదని ఆవేదన చెందు తున్నారు.

మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలి

అధికారులు, ప్రభుత్వం స్పందించి మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నను కొనుగోలు చేయా లని రైతులు డి మాండ్ చేస్తున్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకుని రూ.2,400 కనీస మద్దతు ధర ఇవ్వాలన్నారు. ఇలా చేస్తే తాము నష్టాల నుంచి బయట పడతామని కోరుతున్నారు. ఎమ్మెల్యే, అధికారులు స్పందించాలని రైతులు కోరుతున్నారు.

ప్రజాసమస్యలపై ఎంపిజె పోరాటం

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు

ప్రజాసమస్యలపై మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపిజె) ఎప్పుడూ ముందుండి పోరాడుతుందని రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్ తెలిపారు. రాయలసీమ ప్రాంతీయ మహాసభను ప్రొద్దుటూరులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంపిజె ప్రజల పక్షాల ఉంటుందన్నారు. ఎంపిజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ సలీం మాట్లాడుతూ కుల, మత, లింగ వివక్ష లేకుండా సర్వమానవాళి హక్కుల కోసం, పీడితులకు అండగా ఉంటూ ప్రజలకు హక్కులు కల్పించడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ప్రజలను చైతన్యపరిచి ప్రభుత్వపరంగా రావలసిన తమ హక్కులు తామే స్వయంగా సాధించుకోగలిగేలా ప్రజలను చైతన్య పరుస్తుందన్నారు. సామాజిక, న్యాయ, శాంతి స్థాపన కోరుకునే వారు ఎంపిజెలో చేరవచ్చు అన్నారు. సుప్రీం కౌన్సిల్ కన్వీనర్ అబ్దుల్ ఖదీర్ మాట్లాడుతూ నేటి సామాజిక పరిస్థితులు-ఎంపిజె ఆవశ్యకత గురించి వివరించారు. ఏపీసిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు పిచ్చుక శ్రీనివాస్ మాట్లాడుతూ అమాయక ప్రజలపై తప్పుడు కేసులు పెడుతూ బడా బాబులను కేసుల నుంచి తప్పించి న్యాయాన్ని తుంగలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తుంగలో తొక్కుతున్నాయన్నారు. ఎంపిజె రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అబ్దుల్ సుభాన్ మాట్లాడుతూ ప్రస్తుతం దేశ, రాష్ట్ర ప్రజలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. సామాజిక, న్యాయ, ఆర్థిక, రాజకీయ, నియంతృత్వ, మతతత్వ, ఫాసిస్టు ధోరణుల వల్ల సమాజం అల్లకల్లోలం అవు తోందన్నారు. ఇందులో రాజ్యాంగ సంస్థలు కూడా రాజకీయ చదరంగంలో భాగస్వాములవ్వడం శోచనీయమన్నారు. జమాతే ఇస్లాం హింద్ రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ రఫీక్ మాట్లాడుతూ ఎంపిజె సంస్థ అన్ని వర్గాల కోసం పని చేస్తుందన్నారు. పభుత్వ, ప్రయివేట్ సంస్థల సహాయ సహకారాలతో సమాజంలో శాంతి, న్యాయస్థాపన ద్వారా మార్పునకు ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో రాయలసీమ ఇన్‌ఛార్జి అయూబ్ ఖాన్, జిల్లా అధ్యక్షుడు జాకీర్ ఉమ్రి, పట్టణ అధ్యక్షులు హుస్సేన్ బాషా, సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిజె రాష్ట్ర అధ్యక్షుడు అబ్దుల్ రజాక్

ఉక్కు ఫ్యాక్టరీకి మోడీ ప్రకటన చేయాలి

మాట్లాడుతున్న శివకుమార్

ప్రజాశక్తి - జమ్మలమడుగు

ఈనెల 16న ప్రధాని నరేంద్ర మోడీ కర్నూలు జిల్లా పర్యటన సందర్భంగా కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తామని ప్రకటన చేసేలా కూటమి నేతలు ఒప్పించే ప్రయత్నం చేయాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక ఎన్జీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముగ్గురు ముఖ్యమంత్రులు మూడు శిలాఫలకాలు వేసిన ఘనత దేశంలో ఒక్క కడప ఉక్కుకే సాధ్యమన్నారు. 2018 ఫిబ్రవరి 13న బిజెపి కర్నూల్‌లో రాయలసీమ డిక్లరేషన్ పేరుతో వెనుకబడిన ప్రాంతాలకు రూ.20 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేసిందన్నారు. ప్రస్తుతం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కూటమి ప్రభుత్వం అధికారంలో కొనసాగుతున్న నేపథ్యంలో బిజెపి డిక్లరేషన్ హామీని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాయల సీమ వెనుకబాటుతనానికి కారణం విద్య, ఉపాధి అవకాశాలు యువతకు లేకుండా పోవడం వల్ల నిరుద్యోగ యువత తీవ్ర ఇబ్బందులు పడుతోందన్నారు. విభజన చట్టంలో కడపలో ప్రభుత్వ రంగంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేస్తామని ఇచ్చిన హామీని అమలు చేసేందుకు ప్రయత్నం చేయాలన్నారు. కడప ఉక్కు ఫ్యాక్టరీ ఏర్పాటు వల్ల 25 వేల మందికి ప్రత్యక్షంగా, లక్ష మందికి పరోక్షంగా ఉపాధి కల్పిస్తామని ఇచ్చిన హామీ అమలు కోసం ప్రయత్నం చేయకపోవడం సిగ్గు చేటన్నారు. కర్నూల్‌లో మోడీతో కలిసి రోడ్ షోలో పాల్గొంటున్న చంద్ర బాబు, పవన్‌కల్యాణ్ ఈ విషయాన్ని ఒప్పించి రూ.20 వేల కోట్ల నిధులు ప్రకటించేలా కృషి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. వెనుకబడిన ప్రాం తాల మీద బిజెపి చూపిస్తున్న శ్రద్ధ దీన్నిబట్టి అర్థమవుతుందన్నారు. చంద్రబాబు, పవన్ మోడీని ఒప్పించి ప్రకటన చేయకపోతే రానున్న కాలంలో పోరాటాన్ని తీవ్ర తరం చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో డివైఎఫ్ఐ జమ్మల మడుగు పట్టణ అధ్యక్షులు ఎల్లయ్య, పట్టణ ఉపాధ్యక్షులు సుభహాన్ పాల్గొన్నారు.

రోడ్డులేని జర్నలిస్ట్ కాలనీ..ఇబ్బందుల్లో ప్రజలు

12ఏళ్లుగా ప్రభుత్వాలు మారుతున్నా.. సమస్య పరిష్కారం కాలేదు

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

రోడ్డు లేక జర్నలిస్ట్ కాలనీవాసులు అవస్థలు పడుతున్నారు. 12ఏళ్ల నుంచి ప్రభుత్వాలు మారిన రోడ్డు మాత్రం వేయక సమస్య పరిష్కారం కాలేదు. పట్టణంలోని లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం వెనుక భాగంలో ఉన్న జర్నలిస్ట్ కాలనీకి రహదారి లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానిక నివాసితులు ప్రభుత్వాలు మారినా అధికారులు మారినా ఈ సమస్యకు మాత్రం పరిష్కారం లభించలేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలంలో రోడ్డు లేక కష్టాలు పడాల్సి వస్తోందని వాపోతున్నారు. మున్సిపల్ అధికారులకు పలుమార్లు విన్నవించినా ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు. నివాసాలులేని ప్రాంతాల్లో కాంట్రాక్టర్ల లాభా ల కోసం మున్సిపాలిటీ రోడ్లు వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాత్రి వేళల్లో సరైన రోడ్డులేక ప్రయాణించడం ఇబ్బం దికరంగా ఉందని తెలిపారు. పిల్లలు, వృద్ధులు, మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు స్పందించి జర్నలిస్ట్ కాలనీకి రోడ్లు వేయాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు మార్గంలేక అవస్థ పడుతున్న స్థానికులు

వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించాలి

మంత్రికి వినతిపత్రమిస్తున్న మైనార్టీ రైట్స్ ఫోరం ప్రతినిధులు

ప్రజాశక్తి - వేంపల్లె

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ బోర్డు భూములను పరిరక్షించాలని మైనార్టీ రైట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు షేక్ దస్తగిరి, అధికార ప్రతినిధి డాక్టర్ ఇబ్రహీం కోరారు. కర్నూలులో ఉన్న మైనార్టీ, న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్‌ను ఆదివారం మైనార్టీ రైట్స్ ఫోరం నాయకులు కలిసి వినతిపత్రం అందజేశారు. మైనార్టీల పలు సమస్యలపై మంత్రితో చర్చించారు. మైనార్టీ రుణాలు, ముస్లిం పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు మంజూరు చేయాలని కోరారు. వక్ఫ్ బోర్డు స్థలాలు చాలా అన్యక్రాంతమయ్యాయని, వాటిని రక్షించాలన్నారు. వేంపల్లె ఉర్దూ కళాశాలకు రవాణా సౌకర్యం కల్పించేందుకు సహకరించాలన్నారు. కడప అమీన్‌పీర్ దర్గా ఉరుసు మహోత్సవం వక్ఫ్ బోర్డు ఆధ్వర్యంలోనే జరిగేలా చూడాలని కోరారు. వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా ఇష్టానుసారంగా పెద్ద దర్గా ఉరుసును నిర్వహించి అందినంత దోచుకుంటున్నారని మంత్రికి ఫిర్యాదు చేశారు. ఉరుసు ఉత్సవాలకు సంబంధించి బహిరంగా టెండర్ల పిలిచి వక్ఫ్ బోర్డు ఆదాయం పెంచాలని సూచించారు. మంత్రి ఫరూఖ్ మాట్లాడుతూ మైనార్టీ రైట్స్ ఫోరం ప్రతినిధులు తెచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. మంత్రిని కలిసిన వారిలో ఎపి ముస్లిం ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జాకీర్ మౌలానా, ఆళ్లగడ్డ ముస్లిం జెఎసి కన్వీనర్ బీరువాల బాషా, మాజీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అస్రఫ్ అలీఖాన్, సల్ఫీయా ఎడ్యుకేషనల్ వెల్ఫేర్ సొసైటీ జనరల్ సెక్రెటరీ సయ్యద్ అన్వర్, అల్ ఇండియా ముస్లిం సేవా సమితి చాంద్ బాషా, వెంకటరమణ, మస్తాన్ వలి, గౌసుల్లా పాల్గొన్నారు.

ర్యాలీని విజయవంతం చేయండి

ప్రజాశక్తి - పులివెందుల టౌన్

నకిలీ మద్యంపై కూటమి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చేప ట్టిన ర్యాలీని విజయవంతం చేయాలని వైసిపి కార్యాలయం ఆదివారం ఒక ప్రక టనలో పేర్కొంది. వైసిపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు తెలుగు దేశం ప్రభుత్వం నకిలీ మద్యాన్ని ఒక కుటీర పరిశ్రమలా రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కూడా తయారు చేసి ప్రజల ప్రాణాలను హరిస్తున్న నేపథ్యంలో ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా సోమవారం ఉదయం 9 గంటలకు పాత ఎమ్మెల్యే కార్యాలయం నుండి సెంట్రల్ బోలేవార్డ్ ఎక్సైజ్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఎక్సైజ్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. అనంతరం ఎక్సైజ్ సిఐకి వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, ప్రజలు ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ కోరింది.



నూతన మండల కమిటీని సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

మైనార్టీలకు అన్ని విధాలా సహకారం

ప్రజాశక్తి - వేంపల్లె

ముస్లిం మైనార్టీలకు అన్ని విధాలా సహకరిస్తామని టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం టిడిపి కార్యాలయంలో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి, మాజీ వార్డు మెంబర్ పూల అల్లాబకష్, టక్కుల షరీఫ్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డిని, మైనార్టీ కన్వీనర్ తెలంగాణవలి, పట్టణ అధ్యక్షుడు వేమాకుమార్, మండల కార్యదర్శి తక్కల షరీఫ్‌ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ సమస్యల పరిష్కారానికి ముందు ఉంటానని చెప్పారు. మైనార్టీ నాయకులు పదవులు పొందిన నాయకులకు సన్మానం చేయడం సంతోషకరమన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం మైనార్టీ అభ్యున్నతి కోసం పని చేస్తున్నట్లు చెప్పారు. టిడిపి ప్రభుత్వం మైనార్టీలకు రక్షణ ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మైనారిటీ హక్కుల పరిరక్షణ సమితి నాయకులు లాడన్ దర్బార్, రహీం, హుసేన్, గౌసిపీర్, గౌసా, కరీముల్లా, మహమ్మద్, వెల్డింగ్‌బాషా, మహమ్మద్ ఇనాయతుల్లా, డక్కా రమేష్, మహమ్మద్ ఆలీ, టిడిపి నేతలు పాల్గొన్నారు.

టిఎన్ఎస్ఎఫ్ వేంపల్లె అధ్యక్షుడిగా యాసిన్

ప్రజాశక్తి - వేంపల్లె

వేంపల్లి తెలుగునాడు స్టూడెంట్ ఫెడరేషన్ అధ్యక్షుడుగా ఎస్ యాసిన్‌ను టిడిపి అధిష్టానం ఏకగ్రీవంగా నియమించింది. స్థానిక ఇమామ్ నగర్ కు చెందిన యాసిన్ గత ఎన్నికల్లో టిడిపి కోసం చురుకుగా పని చేయ డంతోపాటు పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఇటీవల టిడిపి కమిటీ నియామకం చేపట్టింది. ఈ నేపథ్యంలో యాసిన్‌ను వేంపల్లె మండల టిఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడిగా నియమిస్తూ పార్టీ నుంచి ఆదేశాలు వచ్చాయి. తనపై నమ్మకం ఉంచి టిడిపి అధిష్టానం ఈ పదవి ఇచ్చినందుకు కష్టపడి పనిచేసి పార్టీ కోసం కృషి చేస్తానని యాసిన్ తెలిపారు. తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన పులివెందుల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, వేంపల్లి మండల పరిశీలకుడు అజ్జగట్టు రఘునాథరెడ్డి, మండల కన్వీనర్ రామమునిరెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షఫీర్, పార్టీ నాయకులు, కార్యకర్తలకు యాసిన్ కృతజ్ఞతలు తెలిపారు.

వర్షపు నీటితో ఇబ్బందులు

ప్రజాశక్తి - ఎర్రగుంట్ల

వీధిలో నిల్వ ఉన్న వర్షపునీరు

పట్టణంలోని పేర్ల శివారెడ్డి వీధిలో నుంచి వెళ్లే ఎండిఆర్ ఫంక్షన్ హాల్ పక్క వీధిలో వర్షపు నీటితో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిన్నపాటి వర్షం పడినా నీరు నిలువ ఉండి స్థానికులు రాక పోకలకు ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల వరుసగా కురుస్తున్న వర్షాలతో నిత్యం నీరు నిల్వ ఉంటోంది. దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. ప్రతి ఇంట్లో జ్వరాలు, దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయి. అధికారులు నీరు నిల్వ ఉండకుండా వీధి రోడ్డులో కనీసం కంకర డస్ట్ అయినా తోలించాలని స్థానికులు కోరుతున్నారు.

దేశవ్యాప్తంగా గ్రామీణ బ్యాంకుల విలీనం

- నాలుగు బ్యాంకులు ఒకటిగా.. ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకుగా నామకరణం

ప్రజాశక్తి - సింహాద్రిపురం

దేశవ్యాప్తంగా గ్రామీణ బ్యాంకుల విలీనం చేసి ఆయా రాష్ట్రాల ప్రజలకు మరింత సులభతరమైన సేవలు అందించేందుకు చర్యలు చేపట్టింది. కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆదేశాల ప్రకారం దేశవ్యాప్తంగా 11 రాష్ట్రాలలోని 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏకీకరించి ఒక్కో రాష్ట్రంలో ఒకే గ్రామీణ బ్యాంకుగా మార్చే ప్రక్రియ వేగవంతం చేసింది. ఈ విలీనం తర్వాత దేశంలో ఉన్న 43 ఆర్ఆర్‌బిలు సంఖ్య 28కి తగ్గనుందని సమాచారం. ఆంధ్రప్రదేశ్‌లో 4 బ్యాంకులు, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో 3 బ్యాంకులు, బీహార్, గుజరాత్, జమ్ము కశ్మీర్, కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిశా, రాజస్థాన్‌లో 2 బ్యాంకులు ఒక్కో రాష్ట్రంలో ఒక్కో గ్రామీణ బ్యాంకుగా విలీనం కానున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం కానున్న ఆంధ్రప్రగతిగ్రామీణ బ్యాంకు, సప్తగిరి గ్రామీణ బ్యాంకు, చైతన్య గోదావరి గ్రామీణ బ్యాంకు, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ